అపార్ట్‌మెంట్‌లో వీధికుక్కల బెడద

బంజారాహిల్స్, ఏప్రిల్ 2: కోట్లు ఖర్చు పెట్టి అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్స్ కొన్నాం.. అయితే కొంతమంది మొండితనం వల్ల మా ఫ్లాట్స్‌లో వీధి కుక్కల బెడదతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాం.. వీధికుక్కలను అపార్ట్‌మెంట్ పార్కింగ్‌లో ఉంచడంతో మా పిల్లలు కుక్కకాటుకు గురయ్యారంటూ షేక్‌పేట ప్రధాన రహదారిలోని ఆదిత్యా ఎంప్రెస్ టవర్స్‌లోని నివాసితులు ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

షేక్‌పేటలోని ఆదిత్యాఎంప్రెస్ టవర్స్‌లో నివాసం ఉంటున్న కొంతమంది జంతు ప్రేమికులు వీధికుక్కలను చేరదీసి వాటికి అపార్ట్‌మెంట్ పార్కింగ్‌లో ఆహారం పెడుతున్నారు. దీనికితోడు అవి నిద్రించేందుకు పరుపులు, బోన్లను ఏర్పాటు చేశారు. దీంతో రోడ్డుమీద నుంచి సుమారు 10 నుంచి 20 వీధి కుక్కలు అపార్ట్‌మెంట్‌లోకి వచ్చి స్వేచ్ఛగా తిరుగుతున్నాయి. గత కొంతకాలంగా ఫ్లాట్ల యజమానులకు, వీధి కుక్కలకు ఆశ్రయం కల్పిస్తున్నవారికి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఉగాది రోజున అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న బాలుడు(8)ని పార్కింగ్ స్థలంలో వీధి కుక్క కరవడంతో దుమారం చెలరేగింది. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బుధవారం ఫ్లాట్ యజమానులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

డబ్బులిస్తేనే.. నో అబ్జక్షన్!

ఏజెంట్ల ద్వారా వస్తేనే పని అవుతుంది..

సీఈఐజీ విభాగం అధికారుల తీరిది..

సిటీబ్యూరో, ఏప్రిల్ 2(నమస్తే తెలంగాణ): విద్యుత్ తనిఖీ విభాగంలో అధికారుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్ టు గవర్నమెంట్(సిఈఐజి)విభాగంలో అవినీతి పేరుకుపోతుంది. విద్యుత్ కేబుళ్లు, పరికరాల నాణ్యతను పరిశీలించి, వాటికి అనుమతులిచ్చేందుకు ఈ విభాగం ఏర్పాటు చేశారు. పరిశ్రమలతో పాటు 15 మీటర్ల ఎత్తు దాటిన ప్రతీ వాణిజ్య, గృహ సముదాయానికి విద్యుత్ తనిఖీ అధికారి నుంచి ఎన్‌వోసీ తప్పనిసరిగా తీసుకోవాలి. టీఎస్ఐపాస్‌లో అప్లై చేసుకున్న తర్వాత వారికి కావాల్సిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఏజెంట్ల ద్వారా వచ్చిన వారికి మాత్రమే ఈ సర్టిఫికెట్ ఇస్తున్నట్లు సమాచారం. భవన సామర్థ్యం, పరిశ్రమల లోడ్‌ను బట్టి వాటికి ఒక రేట్ నిర్ణయించి.. అవి అందితేనే ఎన్‌వోసీ ఇస్తున్నారని వినియోగదారులు చెబుతున్నారు. వీరిపై ఎన్నిసార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని వారు పేర్కొన్నారు. ఇటీవల జరుగుతున్న అగ్ని ప్రమాదాల్లో ఎక్కువగా ఎన్‌వోసీలు తీసుకున్న భవనాల్లోనే జరిగినట్లుగా విద్యుత్ అధికారి ఒకరు చెప్పారు. ఇక్కడ సామగ్రి చవకబారుది వాడడం కారణంగానే లోడ్ తట్టుకోలేక షార్ట్ సర్క్యూట్స్ జరుగుతున్నాయని ఆ అధికారి తెలిపారు.

లోడ్‌ను బట్టి రేటు..!

భవిష్యత్ విద్యుత్ అవసరాలు, ఎంపిక చేసిన విద్యుత్ సామర్థ్యం, ఇన్‌కమింగ్ లైన్, ఇంటర్నల్ విద్యుత్ లైన్లు, కేబుల్స్, ఏబీ స్విచ్‌లు, ఎర్తింగ్ సిస్టం సహా డీటీఆర్ వంటివన్నీ పక్కాగా ఉన్నట్లు నిర్ధారించిన తర్వాతే ఆ భవనాలకు ఎన్‌వోసీ ఇవ్వాలి. కానీ అధికారులు వాటినేవీ తనిఖీలు చేయకుండానే ఏజెంట్ల ద్వారా పనులు పూర్తి చేసేస్తున్నారు. భవనాల్లో విద్యుత్ పరికరాల నాణ్యత, లోడ్‌ను బట్టి వారి లాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారో మూడకుండానే లోడ్‌ను బట్టి రూ.60వేల నుంచి రూ. లక్షన్నర వరకు వసూలు చేస్తున్నారు. ఇక వాణిజ్య భవనాలు, పరిశ్రమలైతే ఏకంగా రూ. 7నుంచి రూ.10 లక్షల వరకు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. సీఈఐజీ అనుమతుల కోసం ఆయా అపార్ట్‌మెంట్లు, పరిశ్రమలు, టీఎస్ ఐపాస్‌లో డ్రాయింగ్ అప్రూవల్స్‌ను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఏజెంట్ల ద్వారా వచ్చే వాటికే అనుమతులు ఇస్తూ ఇతర మార్గాల ద్వారా వచ్చే ఫైల్స్‌కు ఏదో ఒక సాకు చూపించి తిరస్కరించడంతో విధిలేక ఆ వినియోగదారులు ఏజెంట్లను ఆశ్రయిస్తున్నారు. సీఈఐజీకి సంబంధించినంతవరకు 40మంది ఉద్యోగులు ఉండాల్సిన చోట కేవలం 15 మంది మాత్రమే ఉండడంతో అసలు సమస్య అక్కడే వస్తోంది. ఉన్న ఉద్యోగులే తనిఖీలు చేయాలి కాబట్టి వారికే డిమాండ్ ఎక్కువైంది. తాము అనుమతి కావాలనుకున్న సందర్భంలో కచ్చితంగా ఆ ఉద్యోగులకే కేటాయింపులు జరుగుతాయి కాబట్టి వారి డిమాండ్‌ను బట్టి డబ్బులు ఇవ్వాల్సి వస్తున్నదని వినియోగదారులు బాధపడుతున్నారు.



తనిఖీల లోపంతో అగ్ని ప్రమాదాలు..!

హైదరాబాద్ నగరంలో ఇటీవల అగ్నిప్రమాదాలు వరుసగా జరుగుతున్నాయి. నాణ్యతలేని వస్తువులు వాడడం వల్ల షార్ట్‌సర్క్యూట్ జరుగుతున్నదంటూ పోలీసులు చెబుతున్నారు. అయితే ఈ నాణ్యత ప్రమాణాలు నిర్ణయించాల్సిన విద్యుత్ తనిఖీ అధికారులు ఆ దిశగా పట్టింపు లేకుండా వ్యవహరించడం మూలంగా లోడ్ పెరిగి షార్ట్ సర్క్యూట్ జరుగుతున్నదని తెలుస్తోంది. మరోవైపు పాతబస్తీ, శివారు ప్రాంతాల్లోని పాత భవనాల్లో ఇప్పటికీ ఫ్యూజులు, విద్యుత్ లైన్లు మార్చకపోగా పాతవాటిపైనే ఇంకా విద్యుత్ వినియోగం కొనసాగిస్తున్న నేపథ్యంలో వాటిని తనిఖీ చేయాల్సిన అధికారులు ఆ దిశగా చూడడం లేదు. ఇటీవల జరిగిన పలు అగ్ని ప్రమాదాల్లో సాధారణ భవనాలతో పోలిస్తే సీఈఐజీ నుంచి ఎన్ఓసీలు, పీరియాడికల్ ఇన్స్పెక్షన్లు జరిగిన భవంతుల్లోనే ఎక్కువగా ప్రమాదాలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. వీటిలో నాణ్యమైన విద్యుత్ సామగ్రి వాడకపోవడం వల్ల ఎండాకాలం పెరుగుతున్న లోడ్ తట్టుకోలేక ఈ ప్రమాదాలు జరిగినట్లు అధికారులు చెప్పారు. మరోవైపు ఈ అగ్ని ప్రమాదాలు జరిగిన చోట అక్కడ ప్రమాదానికి షార్ట్ సర్క్యూటే కారణమని సర్టిపై చేయాల్సింది కూడా సీఈఐజీ అధికారులే కావడంతో ఇన్సూరెన్స్‌కు సంబంధించి క్లెయిమ్ చేసుకోవడానికి వారిచ్చే సర్టిఫికెట్ కీలకమవుతుంది. దీంతో సదరు సంస్థ భవనంలో విద్యుత్ సామగ్రి సక్రమంగా ఉందా లేదా అంటూ చెక్ చేసి రెన్యువల్ చేసిన వారే దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగిందంటూ సర్టిపై చేయడం ఈ అధికారులకు మాత్రమే చెల్లింది. అగ్నిప్రమాదాలకు గురైన భవంతులు, పరిశ్రమలకు ఇన్సూరెన్స్‌లు రావాలంటే ఆ అధికారి మళ్లీ సర్టిపై చేయాల్సి కాబట్టి..ఇక్కడ కూడా డిమాండ్ ఉంటోంది. దీంతో పోలీసులు, ఫైర్, ఇన్సూరెన్స్, సీఈఐజీ సిబ్బంది అందరూ కుమ్మక్కవుతున్నారంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాధారణ భవంతులకు ఎన్ఓసీ ఇవ్వడానికి సతాయిస్తున్న తనిఖీ విభాగం తమ చేయి తడిపిన వారికి మాత్రం వెంటనే ఇస్తున్నదన్న విమర్శలు కూడా ఉన్నాయి.

లింగంపల్లి నుంచి గచ్చిబౌలి వెళ్లే రహదారిలో డివైడర్‌పై ఉన్న నిలువెత్తు వృక్షాలు దారికే అందాన్ని తెచ్చిన దృశ్యం

సైబర్‌క్రైమ్ ఇన్‌స్పెక్టర్‌పై సస్పెన్షన్ వేటు..!

- రికవరీ సొమ్ము సొంతానికి వాడుకున్న ఇన్‌స్పెక్టర్
- మొదట బదిలీ, ఆ తర్వాత సస్పెన్షన్ వేటు వేసిన సిపి

సిటీబ్యూరో, ఏప్రిల్ 2(నమస్తే తెలంగాణ): సైబర్ నేరగాళ్లను పట్టుకుని వారి నుంచి సొత్తు రికవరీ చేసి మళ్లీ ఆ సొత్తులో కొంత భాగాన్ని తన సొంతానికి వాడుకున్న సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్‌పై హైదరాబాద్ సిపి సివి ఆనంద్ సస్పెన్షన్ వేటు వేసినట్లు తెలిసింది. నగరానికి చెందిన ఓ బాధితుడిని సైబర్ నేరగాళ్లు ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో ఎర వేసి ప్రత్యేక యాప్ డౌన్‌లోడ్ చేయించి రూ.2.06కోట్లు కాజేశారు. ఈ ట్రేడింగ్ ఫ్రాడ్‌కు సంబంధించి డిసెంబర్‌లో సైబర్ క్రైమ్ పిఎస్‌లో కేసు నమోదైంది. దీన్ని దర్యాప్తు చేసిన పోలీసు బృందం జనవరిలో ఐదుగురిని అరెస్ట్ చేసి వారి నుంచి రూ.47.5లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఏదైనా కేసులో నిందితులను అరెస్ట్ చేసిన తర్వాత పోలీసులు నగదు, సొత్తు స్వాధీనం చేసుకున్నప్పుడు క్రిమినల్ కేసులైతే వాటిని బాధితుల ద్వారా కోర్టులో పిటిషన్ దాఖలుచేయించి అప్పగిస్తారు. అదే సైబర్ క్రైమ్‌లో నిందితులతో పాటు సొమ్మును కోర్టుకు తరలిస్తారు. ఆ నగదు భద్రపరిచే బాధ్యతలను కోర్టు పోలీసులకే అప్పగిస్తుంది.తక్కువ మొత్తమైతే దర్యాప్తు అధికారులు తమ వద్దే ఉంచుకుంటారు. భారీగా ఉంటే బ్యాంక్‌లో డిపాజిట్ చేసి రసీదును కోర్టుకు అప్పగిస్తారు. కేసు విచారణ తర్వాత కోర్టు ఎవరికి ఆ నగదు అప్పగించమంటే వారికి ఇస్తారు. కానీ ఇక్కడ మాత్రం మరోలా జరిగింది. ఈ ట్రేడింగ్ ఫ్రాడ్‌లో స్వాధీనం చేసుకున్న సొమ్ము నుంచి రూ.20లక్షలను సదరు మహిళా ఇన్‌స్పెక్టర్ తన సొంతానికి వాడారు. ప్రెస్‌మీట్ పెట్టి నిందితులను మాపించే సమయానికి తిరిగి కట్టవచ్చనుకున్నారు కానీ హఠాత్తుగా ప్రెస్‌మీట్ పెట్టడంతో డబ్బులు అడ్జస్ట్ కాక ఉన్న సొమ్ముతోనే ఫిబ్రవరిలో ప్రెస్‌మీట్ కానిచ్చేశారు. తీరా విషయం ఉన్నతాధికారులకు తెలియడంతో ఆమెపై మొదట బదిలీ వేటు వేశారు. తర్వాత సొమ్ము అడ్జస్ట్ చేసినప్పటికీ ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న సిపి సివి ఆనంద్ ఆ ఇన్‌స్పెక్టర్ వ్యవహారశైలిపై అంతర్గత విచారణకు ఆదేశించారు. విచారణ అనంతరం ఆమెను మార్చ్‌లోనే సస్పెండ్ చేసినట్లు సమాచారం. ఈ విషయాన్ని బయటకు రానీయకుండా పోలీస్ వర్గాలు గప్‌చుప్‌గా ఉన్నట్లు తెలుస్తోంది.సైబర్ క్రైమ్‌లో పోయిన సొమ్మును రికవరీ చేయడమే కష్టం కాగా రికవరీ అయిన సొత్తును కూడా పోలీసులు సొంతానికి వాడుకున్నారంటే తమ శాఖపరువు పోతుందనుకుంటున్నారో ఏమో ఆ విషయాన్ని బయటకు పొక్కనీయకుండా ఇన్‌స్పెక్టర్‌ను సస్పెండ్ చేశారు.

కాలుష్య నియంత్రణకు ఉమ్మడి ప్రణాళిక

సిటీబ్యూరో, ఏప్రిల్ 1(నమస్తే తెలంగాణ) : నగరంలో కాలుష్య నియంత్రణకు ఉమ్మడి ప్రణాళికలను అమలు చేసేలా జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి అధ్యక్షతన అమలు, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మూడు పోలీసు కమిషనరేట్ల ఉన్నతాధికారు, టీజీపీసీబీ, టీజీఐఐసీ, టీజీఎస్ఆర్టీసీ, భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్, హెచ్ఎంఆర్ఎల్, సివిల్ సప్లయ్, టీజీ ట్రాన్స్‌పోర్టు విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. నగరంలో వాయు కాలుష్య తీవ్రతను తగ్గించేందుకు 15వ ఆర్థిక కమిషన్ నిధులను ఉపయోగించుకోవడంపై సమావేశంలో చర్చించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి నగరానికి రూ. 112.36 కోట్ల నిధులు మంజూరు కానున్నట్లుగా తెలిపారు. పీఎం10 తగ్గింపు, ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ మెరుగుపరిచేలా చేయాలన్నారు.నగరంలో మరిన్ని ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని కమిషనర్ సూచించారు. ప్రజారవాణా వ్యవస్థ, నిర్మాణంలో కాలుష్య తీవ్రతను తగ్గించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా కాలుష్య ఉద్గారాల విషయంలో నిబంధనలు పాటించేలా, రాయితీతో సీఎన్‌జీ ఇంధన సరఫరా చేస్తామని భాగ్యనగర్ గ్యాస్ నిర్వహకులు తెలిపారు. పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

నగరంలో పలు చోట్ల ఆబ్కారీ దాడులు

సిటీబ్యూరో, ఏప్రిల్ 2 (నమస్తే తెలంగాణ): నగరంలో గంజాయి విక్రయాలు జరుగుతున్న పలు చోట్ల ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు దాడులు జరిపారు. ఈ దాడుల్లో నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 4.291కిలోల గంజాయి , మూడు ద్విచక్రవాహనాలు, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే...శామీర్‌పేట, అలియాబాద్, లాల్‌బజార్ ప్రాంతాలకు చెందిన సాయితేజ, సుమిత్‌కుమార్, రాహుల్ గంజాయిని రవాణా చేస్తుండగా సమాచారం అందుకున్న ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు చార్మినార్ వద్ద ముగ్గురు నిందితులను పట్టుకుని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 1.274కిలోల గంజాయి, ద్విచక్రవాహనం, మూడు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు.

మరో కేసులో....

ధూల్‌పేట ప్రాంతానికి చెందిన హేమంత్‌సింగ్, గోవింద్ సింగ్, రమేష్ సింగ్ కలిసి ఆసిఫ్‌నగర్ గాంధీటెక్ ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు బుధవారం తనిఖీలు నిర్వహించగా హేమంత్‌సింగ్ వద్ద 2.14కిలోల గంజాయి లభించింది. దీంతో నిందితుడిని అరెస్టు చేశారు. పరారీలో ఉన్న గోవింద్ సింగ్, రమేష్‌సింగ్‌లపై కేసులు నమోదు చేశారు.



విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

హఫీజ్‌పేట బస్టాప్‌లో....

పటాన్ అర్బాజ్ అనే వ్యక్తి అఫీజ్‌పేట బస్టాప్ ప్రాంగణంలో గంజాయి విక్రయిస్తున్నాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు నిందితుడిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని, అతడి వద్ద నుంచి 1.3కిలోల గంజాయి, ద్విచక్రవాహనం, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

20 నిమిషాలు నిలిచిపోయిన మెట్రో

సిటీబ్యూరో, ఏప్రిల్ 2 (నమస్తే తెలంగాణ) : మెట్రోలో తరుచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. తాజాగా ఎల్బీ నగర్ టూ అమీర్‌పేట్ మార్గంలో అసెంబ్లీ నుంచి బయలుదేరిన మెట్రో రైలు బుధవారం గాంధీభవన్ వద్ద నిలిచిపోయింది. ఒక్కసారిగా రైలు ఆగిపోవడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. సుమారు 20 నిమిషాల పాటు మైట్రో నిలిచిపోవడంతె తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధురాలి మృతి

శామీర్ పేట్, ఏప్రిల్ 2 : ఆర్టీసీ బస్సు డ్రైవర్ ఓ వృద్ధురాలి నిండు ప్రాణాన్ని బలిగొన్నాడు. ఈ సంఘటన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. ములుగు మండలం లక్ష్మక్కపల్లికి చెందిన శివమ్మ(60). శామీర్ పేట్ లోని తల్లి గారింటికి మూడురోజుల క్రితం వచ్చింది. ఇంటికి తిరుగు ప్రయాణంలో భాగంగా శామీర్ పేట్ బస్ స్టాప్ వద్ద బస్సుకోసం వేచి ఉంది. సికింద్రాబాద్ నుంచి గజ్వేల్‌వైపు వెళ్తున్న బస్సు ఢీకొట్టగా వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడిపై పోక్సో కేసు

బంజారా హిల్స్ ఏప్రిల్ 2: ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన యువకుడిపై ఫిలింనగర్ పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. ఫిలింనగర్ లోని ఒక బస్తీలో నివాసం ఉంటున్న చీర్ల నాగవేంద్ర ఆలియాస్ సాయి(22) అనే యువకుడు పనిపాటా లేకుండా ఆవారాగా తిరుగుతుంటాడు. అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న బాలిక(11) సొంతూరులో అమ్మమ్మ వద్ద ఉండి చదువుకుంటున్నది. కాగా ఇటీవల పండుగ కోసం ఫిలిం నగర్ వచ్చిన బాలిక ఇంట్లో ఒంటరిగా ఉన్న విషయాన్ని గమనించిన నాగవేంద్ర ఆమెను చేయి పట్టుకుని గదిలోకి లాక్కెళ్లాడు. బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో బయటికి పరిగెత్తింది. ఈ మేరకు విషయాన్ని తల్లికి చెప్పగా ఫిలిం నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిని బుధవారం ఫిలిం నగర్ పోలీసులు అరెస్ట్ చేసే రిమాండ్ తరలించారు.

మరో కేసులో మూడేండ్లు జైలు శిక్ష

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 2 : పోక్సో కేసులో ఒకరికి మూడేండ్లు జైలు శిక్షతో పాటు రూ.5వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. ఓల్డ్ సఫిల్‌గూడకు చెందిన టాకూర్ సంజయ్ (21) పెయింటింగ్ పనిచేస్తుంటాడు. 2017 సంవత్సరంలో మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు గురిచేశాడు. దీంతో యువతి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. నేరానికి సంబంధించిన అన్ని సాక్షాలను కోర్టులో ప్రవేశపెట్టారు. బుధవారం కోర్టులో విచారణ జరిగింది. ఇరువురి వాదనలు విన్న అనంతరం నేరం రుజువు కావడంతో టాకూర్ సంజయ్‌కి మూడు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు రూ. 5వేల జరిమాన విధిస్తూ కోర్టు తీర్పు ఇవ్వడంతో నేరస్తుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

కమలాకర్ శర్మ పై చర్యలు తీసుకోవాలి

హిమాయత్ నగర్, ఏప్రిల్2: ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్నేషనల్ సంస్థ అధినేత కమలాకర్ శర్మ అధిక వడ్డీల పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని ధన్వం తరి బాధితుల ఫోరం కన్వీనర్ గిరిప్రసాద్ శర్మ ఆరోపించారు. బుధవారం హైదర్ గూడలోని ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటర్నేషనల్ సంస్థ పేరుతో ఓ ట్రస్ట్ ను కమలాకర్ శర్మ ఏర్పాటు చేసి కోట్ల రూపాయలను సుమారు మూడు వేల మంది ప్రజల నుంచి పెట్టుబడుల రూపంలో వసూలు చేశారని తెలిపారు.

కారు డోర్ తీస్తుండగా.. వాహనం వచ్చి!

కీసర, ఏప్రిల్ 2; కార్ డోర్ తీస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన కీసర పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మంచిర్యాల ప్రాంతానికి చెందిన విజయ్ (50) బుధవారం తన కారులో మంచిర్యాల నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి బయలుదేరుతుండగా కీసర టౌటర్ రింగ్ రోడ్డు ప్రాంతానికి రాగానే కారు పక్కన ఆపి డోర్ తీస్తుండగా.. అదే సమయంలో గుర్తు తెలియని వాహనం డోర్‌ను ఢీకొనడంతో డోర్ తీస్తున్న విజయ్‌కు బలమైన గాయం అయ్యి అక్కడికక్కడే పడి మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. ఈ కేసును కీసర పోలీసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రేమ విఫలమైందని...

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 2: ప్రేమ విఫలం కావడంతో మనస్థాపని గురైన యువకుడు ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. జీడిమెట్ల సంజయ్ గాంధీ నగర్ ప్రాంతానికి చెందిన ఎండి ఇమ్రాన్ పాషా(27) పాన్ షాప్ నిర్వహిస్తూ కుటుంబానికి అండగా ఉంటున్నాడు. కాగా ఇమ్రాన్ ప్రేమ విషయంలో విఫలం కావడంతో గత కొన్ని రోజుల నుండి జీవితంపై విరక్తి చెందాడు. పలుమార్లు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయని, ఈ నెల 1న రాత్రి అందరూ పడుకున్న తర్వాత తన రూమ్ లో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం కుటుంబ సభ్యులు గమనించి తలుపులు బద్దలు కొట్టి బయటకు తీసి చూడగా అప్పటికే చనిపోయి ఉన్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏసీ బస్ షెల్టర్లలో లోపాలపై యాడ్స్ కంపెనీలకు జరిమానా

సిటీబ్యూరో, ఏప్రిల్ 2 (నమస్తే తెలంగాణ) గ్రేటర్‌లో ఏసీ బస్ షెల్టర్లను ప్రతి సోమవారం తనిఖీలు చేపట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్ నిర్ణయించారు. బస్ షెల్టర్లలో ఏసీలు, ఫ్యాన్లు బాగు చేయాలని గత నెల మార్చి మొదటి వారం నుంచి పలు దఫాలుగా ఆదేశాలు జారీ చేశారు. అన్ని చోట్ల రిపేర్లు కాలేదని ఫిర్యాదులు వచ్చిన తరుణంలో గత సోమవారం ప్రత్యేక టీంతో తనిఖీ చేయగా కొన్ని ఏజెన్సీలు అన్ని మరమ్మతులు చేయలేదని తేలింది. అందుకుగానూ యూనియాడ్స్ రూ.22వేలు, ప్రకాశ్ యాడ్స్ రూ.30వేలు, మీడియా కార్ట్‌కి రూ. 30 వేల ఫెనాల్టీలు విధించారు. ఈ నేపథ్యంలో రెండు రోజుల క్రితం మరోసారి తనిఖీలు చేయగా పలు చోట్ల ఏసీలు పనిచేయడం లేదని తేలింది. యూనియాడ్స్‌కి రూ. 46వేలు, ప్రకాశ్ యాడ్స్‌కి రూ. 61 వేలు, మీడియా కార్ట్‌కి రూ. 56వేల జరిమానాలు విధించినట్లు అధికారులు తెలిపారు.

ఆన్‌లైన్ బెట్టింగ్..వ్యక్తి అరెస్టు

సైదాబాద్, ఏప్రిల్ 2: యాప్ ద్వారా ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న ఓ వ్యక్తిని సైదాబాద్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను ఎస్సై పి. వెంకటేశ్వర్లు వెల్లడించారు. సైదాబాద్ శంకేశ్వర్ బజార్ లోని శివగంగ బార్ అండ్ రెస్టారెంట్ లో మంగళవారం అర్ధరాత్రి ఎం. రమేశ్ బాబు అనే వ్యక్తి బెట్టింగ్ యాప్ ద్వారా ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారంతో అందడంతో పోలీసులు దాడి చేసి అతన్ని అదుపులోకి తీసుకున్నారు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-330722

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-329239

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916, స్నాట్ క్యాష్. NT-330718

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-329871

PLOT FOR SALE

★చౌటుప్పల్‌కి దగ్గరలో విజయవాడ హైవేకి ఆనుకుని ఉన్న DTCP అప్రూవ్డ్ వెంచర్‌లో గజం కే. 9 వేలు మాత్రమే. రోడ్లు, కరెంట్, డ్రైనేజ్, పార్కులు అన్నీ అభివృద్ధి చేసిన ఈ వెంచర్‌లో బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ఫోన్: 9948047653. NT-329226

★*గజం: 2,499/- రూ.కే విజయవాడ హైవే* నార్కట్‌పల్లి దగ్గర అద్భుతమైన ఫామ్‌ల్యాండ్ వెంచర్‌లో 1210 గజాల ప్లాట్లు కలవు. సంప్ర: 6300892319. NT-331081

★టూరిజం హబ్! యాదాద్రి జిల్లా, ఆలేరు, కొలనుపాకలో ప్రీమియం ఓపెన్ ప్లాట్స్ అతి తక్కువ ధరలకే కలవు. EMI Option కూడ కలదు. 9550909151. NT-331084

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-330671

HMDA PLOTS

★HMDA, RERA అప్రూవ్డ్ ORR Exit No. 10, బండరావిరాల (తారామతిపేట్) 100 Ft. Road Facingలో Premium Villa Plots, స్పాట్ రిజి।, బ్యాంక్ లోన్స్. 8464919899. NT-336402

HOUSE FOR SALE



★ఓల్డ్ ఆల్వాల్ H.No. 1-1-11, 141 Square Yards ఇండిపెండెంట్ House, North Facing అమ్మకానికి కలదు. సంప్రదించండి: 9290127437, Hari Krishna. NT-330860

WANTED

★HMDA & RERA & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS / AGMS / DGMS / GMS కావలెను. 7981217883. NT-329224

★RTC 'X' రోడ్స్, గాంధీ నగర్ బాయ్స్ హాస్టల్‌లో వంటమాస్టర్, హాస్‌కీపింగ్‌కి, ఊడ్చుటకు, కడుగుటకు స్త్రీ/పు భార్యాభర్తలైన కావలెను. మంచి జీతం, ఉ।। వసతి + భోజనం. 9292101119. NT-336264

**C